ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వైసీపీ నేతల చెత్త పనులు





కొండలా పేరుకుపోయిన చెత్త

నంద్యాల, ఆగస్టు 23(ఆంధ్రజ్యోతి): జగన్ హయాంలో రాష్ట్రంలో చేపట్టిన చెత్తశుద్ధి కార్యక్రమం వైసీపీ నేతల అక్రమాలకు నిలయంగా మారింది. నంద్యాల జిల్లాలో ఎప్పుడో రెండేళ్ల కిందటే చెత్తశుద్ధి పనులు మొదలుపెట్టినా వైసీపీ హయాంలో ఏమాత్రం అవి ముందుకు సాగలేదు. జరిగిన కాస్త పని ద్వారా వచ్చిన మట్టి, ప్లాస్టిక్‌ను వైసీపీ నాయకులు అమ్ముకున్నారు. అయితే, అధికారులు మాత్రం 90 శాతం పనులు పూర్తయ్యాయంటూ బిల్లులు సిద్ధం చేశారు. 'స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్' సదరు బిల్లులను ఆమోదించటమే తరువాయి కోట్ల రూపాయల బిల్లులు మంజూరు కానున్నాయి. ఇప్పటికే కొంతమేరకు బిల్లులు మంజూరైనట్లు తెలిసింది. వీటిని కొట్టేసేందుకు నంద్యాల మున్సిపల్ అధికారులు, అప్పటి వైసీపీ నేతలు తెరవెనుక తతంగం నడిపిస్తున్నారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వం లోతుగా ఆరా తీస్తే మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముసుగులో రూ.కోట్లు కొట్టేసేందుకు స్కెచ్
- 10 శాతం పనులకు 90 శాతం చేశారంటూ అధికారుల వత్తాసు
- 55 వేల టన్నుల చెత్త శుద్ధి పూర్తయిందంటూ బిల్లుల తయారు
- వీటిని ఆమోదించటమే తరువాయి
- రూ.5.25 కోట్లు నొక్కేసేందుకు సిద్ధం
- నంద్యాల మున్సిపల్ పరిధిలో వెలుగులోకి అక్రమం

ఉమ్మడిగా ఊడ్చేసేందుకు

నంద్యాల పట్టణ శివారులో ఉన్న కుందూ నది అవతల 13 ఎకరాల్లో డంపింగ్ యార్డు ఉంది. పట్టణం నుంచి రోజూ సేకరించిన 120 టన్నుల చెత్తను ఎప్పటికప్పుడు ఈ యార్డుకు తరలిస్తారు. దీనిని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కింద శుద్ధి చేయాల్సి ఉంది. కానీ, కొన్నేళ్లుగా చెత్త శుద్ధి జరగకపోవటంతో యార్డు పూర్తిగా నిండిపోయింది. దీనిని శుద్ధి చేస్తేగానీ రోజూవారీగా పట్టణం నుంచి సేకరించే చెత్తను యార్డులో వేసేందుకు వీలు లేదు. దీంతో గత వైసీపీ ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో 66 వేల మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసే కాంట్రాక్టును ముంబైకి చెందిన సాగర్ మోటార్స్‌కు అప్పగించింది. దీనిలో భాగంగా సదరు కంపెనీ యార్డులో పేరుకుపోయిన తడి, పొడి చెత్తను శుద్ధి చేయాల్సి ఉంటుంది. తడి చెత్త ద్వారా రైతులకు ఉపయోగపడేలా వర్మీ కంపోస్టు తయారీ, అలాగే పొడి చెత్త నుంచి మట్టి, ఆర్‌డీఎఫ్(ప్లాస్టిక్, వస్త్రాలు, గాజు) వంటివి వేరు చేయాలి. ఇలా వేరు చేసిన ఆర్‌డీఎఫ్‌ను స్థానిక జిందాల్ ఫ్యాక్టరీకి తరలించాలి. అయితే, ఇప్పటి వరకు రైతులకు వర్మీకంపోస్టును అమ్మటం గానీ, ప్లాస్టిక్ వ్యర్థాలను జిందాల్ ఫ్యాక్టరీకి తరలించిన దాఖలాలు లేవు. ఒక టన్ను చెత్త శుద్ధి చేసినందుకు కాంట్రాక్టు సంస్థకు దాదాపు రూ.750 వరకు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఇలా మొత్తం శుద్ధి ప్రక్రియను రూ.5.25 కోట్లకు వైసీపీ ప్రభుత్వం అప్పగించింది. అయితే, పనులు మొదలుపెట్టి రెండేళ్లవుతున్నా చెత్త శుద్ధి ప్రక్రియ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దీంతో డంపింగ్ యార్డులో చెత్త కొండలా పేరుకుపోయింది. అయితే, సంబంధిత కంపెనీ చెత్త శుద్ధి చేపడుతున్నట్లు ఎప్పటికప్పుడు వివరాలను లాగ్‌బుక్‌లో నమోదు చేసింది. వాస్తవానికి అలా జరగలేదు. దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ వచ్చారు. దీని వెనుక అప్పటి వైసీపీ నాయకుల ప్రోద్బలం ఉన్నట్లు ఆరోపణలు వినిపించాయి. జరిగిన కొద్ది మేర శుద్ధిలో వేరు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మట్టిని వైసీపీ చోటా మోటా నాయకులు అమ్మేసుకున్నారన్న ఆరోపణలు అప్పట్లోనే బలంగా వినిపించాయి. ఇక ఆ తర్వాత శుద్ధి ప్రక్రియ పూర్తిగా మూలన పడింది. ఈలోపు ఎన్నికలు రావటంతో ప్రభుత్వం మారిపోయింది. ఇక, ఎప్పటి నుంచో తమ ఆధ్వర్యంలోనే ఈ శుద్ధి కార్యక్రమం నడవటం, మున్సిపాలిటీలో కూడా తమ బలమే ఉండటంతో వైసీపీ నాయకులు, అధికారులతో కుమ్మక్కయి దీనికి సంబంధించిన బిల్లులను సిద్ధం చేశారు. వాటిని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు కూడా పంపించారు. అక్కడి నుంచి ఆమోద ముద్ర రాగానే నిధులు విడుదలకానున్నాయి. ఇలా వచ్చిన సొమ్మును అధికారులు, వైసీపీ నేతలు పంచుకునేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలుస్తోంది.

జగన్ హయాంలో వైసీపీ నేతలు చేసిన మరో 'చెత్త' పని బయటపడింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముసుగులో ఒక్క నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోనే రూ.5.25 కోట్లను సొంతం చేసుకునేందుకు వేసిన పక్కా స్కెచ్ బట్టబయలైంది.



నంద్యాల మున్సిపల్ కార్యాలయం

కనిపించని చె(చి)త్త 'శుద్ధి'

డంపింగ్ యార్డులోని 66 వేల మెట్రిక్ టన్నుల చెత్త శుద్ధి ప్రక్రియను చేపట్టిన కంపెనీ ఇప్పటికే 55 వేల మెట్రిక్ టన్నులను శుద్ధి చేసిందని అధికారులు చెబుతున్నారు. శుద్ధి చేయటం ద్వారా వచ్చిన మట్టి, ఆర్‌డీఎఫ్‌ను దాదాపు 32 వేల టన్నుల మేర డంపింగ్ యార్డు నుంచి బయటకు పంపించామని, మరో 23 వేల టన్నులను బయటకు పంపించాల్సి ఉందని తెలిపారు. కానీ, డంపింగ్ యార్డును పరిశీలిస్తే అక్కడ శుద్ధి చేసిన వ్యర్థాలు ఏమాత్రం కనిపించవు. అసలు అక్కడి డోజర్లు, శుద్ధి చేసే యంత్రాలు పనిచేయక కొన్ని నెలలు అవుతోంది. ఇక మట్టి, ఆర్‌డీఎఫ్ వంటివి బయటకు పోయిందే లేదని చూసిన వారెవరికైనా అర్థమవుతుంది. ఎలా చూసినా 55 వేల టన్నుల శుద్ధి జరిగే అవకాశం లేదు. అధికారులు మాత్రం శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరిగిందని, సంబంధిత ఉద్యోగులు స్వచ్ఛాంధ్రకు రిపోర్టు పంపించారని, పని జరగకపోవటమనే సమస్యే లేదని చెబుతున్నారు. దీంతో చెత్త శుద్ధి ప్రక్రియ ద్వారా గత ప్రభుత్వం అప్పగించిన పనులకు సంబంధించి రూ.5.25 కోట్లు కొట్టేసేందుకు రంగం సిద్ధమైందని తెలుస్తోంది. ఇందులో ఓ ఇంజనీరింగ్ అధికారి ప్రమేయం బలంగా ఉందని కూడా తెలుస్తోంది. గతంలో డంప్‌యార్డులోని చెత్త అగ్ని ప్రమాదాలకు గురైన ప్రతిసారి సదరు ఇంజనీరింగ్ అధికారి దాటవేత సమాధానాలు ఇచ్చేవాడన్న విమర్శలు ఇందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. అసలు మొత్తం తతంగం వెనుక అప్పటి వైసీపీ ప్రజా ప్రతినిధి హస్తం, అధికారుల పాత్ర ఉందని, దీనిపై విచారణ చేస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని స్థానికులు చెబుతున్నారు.



నంద్యాల పట్టణంలోని డంపింగ్ యార్డు

3 నెలల్లో చేయాల్సి ఉన్నా..

గతేడాది జనవరిలో చెత్తశుద్ధి కార్యక్రమాన్ని అప్పటి వైసీపీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రారంభించారు. కాంట్రాక్టు ప్రకారం 3 నెలల్లో పనులు పూర్తయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోజుకు 10 వేల టన్నుల చెత్తను శుద్ధి చేసినా 66 రోజుల్లో, అంటే రెండు నెలల్లోనే శుద్ధి ప్రక్రియను పూర్తి చేయవచ్చు. గతేడాది ఏప్రిల్‌లో పూర్తి కావాల్సిన శుద్ధి ప్రక్రియ సాంకేతిక కారణాలతో ఆగిపోయింది. ఆ తర్వాత కూడా పనులు సక్రమంగా సాగలేదు. డంపింగ్ యార్డులో చెత్త పేరుకుపోవటంతో యార్డులో అగ్ని ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ఇలా ఈ ప్రమాదాల్లో చాలా వరకు చెత్త తగలబడిపోయింది. ఇక కొన్ని పనులు జరిగిన సమయంలో సంబంధిత వివరాలను అధికారులు సరిగా నమోదు చేయలేదు. ముందుగా డోజర్ ద్వారా చెత్తను ఓ టిప్పర్‌లో లోడ్ చేసి, దాని బరువు చూసి, ఆ చెత్తను శుద్ధి చేసే యంత్రం వద్దకు చేరవేయాలి. ఇలా రోజుకు ఎన్ని టిప్పర్ల ద్వారా ఎన్ని టన్నుల చెత్తను శుద్ధి చేశారన్నది నమోదు చేసి ఎం.బుక్‌లో నమోదు చేయాలి. యార్డులో డోజర్, టిప్పర్, వే బ్రిడ్జి వాడుతున్న దాఖలాలు గానీ, ఈ లెక్కలన్నీ లాగ్ బుక్‌లో పొందుపరుస్తున్న దాఖలాలు గానీ కనిపించడం లేదు. అధికారులు చెత్తశుద్ధి గురించి పూర్తిగా పట్టించుకోకపోవడంతో యార్డులో చెత్త పెద్ద ఎత్తున పేరుకుపోయింది. రోజూవారీగా సేకరించే చెత్తను ఇక్కడ వేసే అవకాశం లేకపోవడంతో బయటే పడేస్తున్నారు. ఇదంతా కంటికి కనిపిస్తున్నా.. అధికారులు మాత్రం చెత్త శుద్ధి దాదాపు జరిగిపోయిందని చెప్పడం వారి లాలూచీకి అద్దం పడుతోంది.



పని చేయని శుద్ధి యంత్రం

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తాం

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి
- టంగుటూరులో గ్రామసభ



మాట్లాడుతున్న రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లె , ఆగస్టు 23: వైసీపీ పాలనలో నిర్వీర్యమైన గ్రామ పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలోపెట్టి బలోపేతం చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం బనగానపల్లె మండలం టంగుటూరు గ్రామంలో బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ సూర్యనాగమద్దిలేటి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీపీఓ మంజులావాణి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ శివశంకర్‌నాయక్, డీఈ నాగశ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా టంగుటూరు గ్రామంలో గతంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం చేయాల్సిన పనులను ఏపీడీ శివశంకర్‌నాయక్ సభకు వినిపించారు. ప్రజల సమస్యలను మంత్రి బీసీ ఓపిగ్గా విని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సమాధానమిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రతి గ్రామంలో గ్రామ సభను నిర్వహించి గ్రామంలో సమస్యలు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చ నిర్వహించాలని ఆదేశించారన్నారు. గ్రామ పంచాయితీ వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందన్నారు. గ్రామ పంచాయితీల నిధులను పక్కదారి పట్టించి గ్రామాలను నాశనం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామ పంచాయితీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. తనకు టంగుటూరు గ్రామం అంటే ఎంతో ఇష్టం అన్నారు. తనకు మంచి మెజార్టీ ఇచ్చారన్నారు. అందుకే తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సుమారు రూ.5 కోట్లతో సీసీరోడ్లు పనులు చేసి టంగుటూరు గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం గ్రామంలో రూ.30లక్షలతో సీసీ రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌జీఎస్ నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామస్థులు వివిధ సమస్యలపై మంత్రి బీసీకి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ మంజునాథరెడ్డి, ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య, తహసీల్దారు నారాయణరెడ్డి, ఎంపీడీవో నాగరాజు, ఏపీవో హరికృష్ణ, ఏఈలు సాయికృష్ణ, మహేశ్, టీడీపీ నాయకుడు లక్ష్మికాంతరెడ్డి, శివపుల్లారెడ్డి, నారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రంగస్వామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖరరెడ్డి, చల్లా వెంకటసుబ్బారెడ్డి, శివరాముడు, జనసేన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరు గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు

చెత్త సేకరణ కేంద్రాలతో సంపద సృష్టి

కలెక్టర్ రాజకుమారి



నంద్యాల రూరల్, ఆగస్టు 23: చెత్తసేకరణ కేంద్రాలు సంపదసృష్టికి మార్గాలని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండల చాబోలు గ్రామంలో ఎంపీడీవో సుగుణశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న గ్రామసభలలో గ్రామాభ్యున్నతికి అవసరమైన వనరులను ప్రభుత్వం నుండి పొందడానికి నివేదికల అందజేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 489 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తునామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మౌనిక, ఎంపీపీ ప్రభాకర్, ఆర్‌డీవో మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ ప్రియదర్శిని, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, ఎంఈవో బ్రహ్మంనాయక్, గ్రామనాయకులు పాల్గొన్నారు.

ఉల్లి ధర పైపైకి

కర్నూలు(అగ్రికల్చర్), ఆగస్టు 23: జిల్లాలో ఉల్లి పంట సాగు చేసిన రైతులు సంతోషంగా ఉన్నారు. గత సంవత్సరం ఇదే సమయానికి క్వింటం ఉల్లి కేవలం రూ.300 నుంచి రూ.400కు అమ్ముడుపోయింది. శుక్రవారం కర్నూలు మార్కెట్ యార్డులో రైతులు 796 క్వింటాళ్ల ఉల్లిని అమ్మకానికి తెచ్చారు. గరిష్ఠ ధర రూ.3,934, మధ్యస్థ ధర రూ.3,587, కనిష్ఠ ధర రూ.1,237 ధర పలికిందని సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ గోవిందు, అదనపు సెక్రటరీ వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా వేరుశనగ కాయలు 874 క్వింటాళ్లు అమ్మకానికి రాగా, క్వింటా గరిష్ఠ ధర రూ.7,046, మధ్యస్థ ధర రూ.5,306, కనిష్ఠ ధర రూ.3,600 రైతుల చేతికి అందిందని సెక్రటరీ గోవిందు తెలిపారు. ఆముదాలు గరిష్ఠ ధర రూ.5,849, మధ్యస్థ ధర రూ.5,802, కనిష్ఠ ధర రూ.5,490 పలికిందన్నారు. వాము గరిష్టం రూ.15,812, మధ్యస్థం రూ.15,188, కనిష్ఠం రూ.11,440, కందుల ధర కాస్త తగ్గింది. గరిష్ఠ ధర రూ.9,319, కనిష్ఠంగా రూ.5,235 ధర పలికింది. మిరపకాయల ధర పూర్తిగా తగ్గిపోయింది. గరిష్ఠ ధర రూ.3,934, మధ్యస్థం రూ.3,659, కనిష్ఠం రూ.2,819లు రైతులకు అందిందని సెక్రటరీ తెలిపారు.




ఘనంగా ప్రకాశం పంతులు జయంతి



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, ఆగస్టు 23 : ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య పోరాట యోధుడు, దేశభక్తుడు, మేధావి, ప్రజాసేవకుడు, ధీరుడు, కార్యదక్షుడని కొనియాడారు. 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు పనిచేశారని గుర్తు చేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకొని స్వశక్తితో ఆయన ఉన్నత శిఖరాలు చేరుకున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ కె. ప్రవీణ్‌కుమార్, ఆర్మ్‌డ్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, ఏఏఓ నిజాముద్దీన్, సూపరింటెండెంట్ కవిత పాల్గొన్నారు.

శ్రీశైలానికి 1,25,151 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



శ్రీశైలం జలాశయానికి చేరిన వరద

శ్రీశైలం, ఆగస్టు 23: ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైల జలాశయానికి శుక్రవారం వరద ఉధృతి కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల, హంద్రీ నుంచి వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే డ్యామ్ క్రస్టుగేట్లను శుక్రవారం అర్ధరాత్రి నుంచి తెరిచే అవకాశం ఉందని డ్యాం అధికారులు తెలిపారు. జూరాల నుంచి 1,01,767 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 35,832 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 250 క్యూసెక్కులు మొత్తం 1,37,849 వరద ప్రవాహం వస్తోంది. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి 1,25,151 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి చేరింది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 884.20 అడుగులకు చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 210.9946 టీఎంసీలుగా నమోదైంది. ఆంధ్రప్రదేశ్ జల విద్యుత్ కేంద్రం ద్వారా 31,250 క్యూసెక్కులు, తెలంగాణ జల విద్యుత్ కేంద్రం ద్వారా 37,882 క్యూసెక్కులు మొత్తం 69,132 క్యూసెక్కుల నీటితో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు.

అశ్వవాహనంపై ప్రహ్లాదరాయలు

- వైభవంగా సుజ్ఞానేంద్రతీర్థుల ఆరాధన
- బంగారు పల్లకిలో రాఘవేంద్రుడు
- సంస్థాన పూజ చేసిన పీఠాధిపతి

మంత్రాలయం, ఆగస్టు 23: వేద పండితుల మంత్రోచ్చారణాలు, మంగళవాయిద్యాల మధ్య ఉత్సవ మూర్తి ప్రహ్లాదరాయలు అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం రాఘవేంద్రస్వామి 353వ సప్తరాత్రోత్సవాల్లో భాగంగా 6వ రోజు మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు, అలంకరణ చేసి మహా మంగళహారతులు ఇచ్చారు. కర్ణాటకలోని నంజనగూడలో రాఘవేంద్రస్వామి శిష్యుడైన సుజ్ఞానేంద్రతీర్థుల బృందావనాన్ని పీఠాధిపతి ఆశీస్సులతో అక్కడి పండితులు ప్రత్యేక పూజలు చేసి, హారతులు ఇచ్చి శోభాయమానంగా అలంకరించారు. ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను అశ్వవాహనంపై మఠం ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజలసేవ నిర్వహించి చెక్క, వెండి, బంగారు, రజిత రథాలపై ఊరేగారు. ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాఘవేంద్ర బృందావన ప్రతిమను బంగారు పల్లకిలో ఊరేగించారు. సంస్థాన పూజల్లో భాగంగా పూర్ణబోధ పూజామందిరంలో పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు మూలరాములకు, జయరాములు, దిగ్విజయరాములకు బంగారు నాణేలతో అభిషేకించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పండిత కేసరి రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ రాజా ఎస్ గిరిరాజాచార్, మఠం దివాన్ సుజీంద్రాచార్, ఆనంద తీర్థాచార్, గౌతమాచార్, శ్రీమఠం ఉత్తర భారత విచారణకర్త శ్రీనివాస్ కన్నే, ఏఏవో మాధవశెట్టి పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఉత్సవాలు

రాఘవేంద్రస్వామి 353వ సప్తరాత్రోత్సవాలు సర్వసమర్పణోత్సవంతో శనివారం ముగియనున్నాయి. పంచ రథాలపై ప్రహ్లాదరాయలను ఊరేగించనున్నారు.

ఆకట్టుకున్న భరతనాట్యం

ఉత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం రాత్రి యోగీంద్ర కళామండపంలో చెన్నై కళాకారులచే భరతనాట్యం, బెంగుళూరు చెందిన హాసీకా హరి హరణ్ భరతనాట్యం, హుబ్లీకి చెందిన పండిత్ కృష్ణానేంద్ర వాడేకర్ హిందూస్థాని వోకల్ సంగీతం భక్తులను ఆకట్టుకున్నాయి.



వెండి వాహన సేవ



ఉత్సవాల్లో సమష్టిగా పని చేసిన వారికి అభినందనలు

రాఘవేంద్రస్వామి 353వ ఆరాధనోత్సవాలను విజయవంతం చేయడానికి సమష్టి కృషి చేసిన అధికారులకు మఠం ఏఏవో మాధవ శెట్టి, మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషీ అభినందనలు తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు అన్నీ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఆంధ్ర, కర్ణాటక మీడియా మిత్రులు, శ్రీమఠంలోని అన్ని శాఖల అధికారులకు పీఠాధిపతి ఆశీస్సులు అందించారని తెలిపారు.



అశ్వవాహనం పై దర్శనమిచ్చిన ప్రహ్లాదరాయలు



విలువైన వజ్రం లభ్యం

తుగ్గలి, ఆగస్టు 23: వ్యవసాయ కూలీకి విలువైన వజ్రం లభ్యమైంది. శుక్రవారం మండలంలోని జొన్నగిరిలో పొలం పనులు చేసుకుంటున్న ఓ వ్యవసాయ కూలీకి వజ్రం లభ్యమైంది. ఆ వజ్రాన్ని స్థానిక వజ్రాల వ్యాపారి రూ.12 లక్షలు, 5 తులాల బంగారు ఇచ్చి కొనుగోలు చేసినట్లు సమాచారం.

ఉర్దూ వర్సిటీలో బీఏకు దరఖాస్తులు

కర్నూలు(అర్బన్), ఆగస్టు 23: డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో బీఏ ఆనర్స్ కోర్సును ఈ ఏడాది ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని రిజిస్ట్రారు ప్రొఫెసర్ వి. లోకనాథ్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 25 లోగా డిగ్రీ ప్రవేశాలకు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలని తెలిపారు. వర్సిటీలో బీఏ ఎకనామిక్స్ ఆనర్స్, బీకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఆనర్స్ బీఎస్సీ కంప్యూటర్ ఆనర్స్ కోర్సుల్లో విద్యార్థులు చేరవచ్చు అన్నారు. ఉర్దూ ఇంటర్మీడియట్, మదరస బోర్డు ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఈనెల 29న విద్యార్థులకు సీట్ల కేటాయింపు, 30 నుంచి వచ్చే నెల 3 లోగా విద్యార్థులు కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని, ఆదే రోజు నుండి కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

పోస్టల్ శాఖలో ఫిలాటలీ స్కాలర్ షిప్ పరీక్ష

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 23: పోస్టల్ శాఖ అధ్వర్యంలో ఫిలాటలీ(స్టాంపుల సేకరణ) స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించనున్నట్లు కర్నూలు డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ జి. జనార్దన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన ద్వారా స్కాలర్‌షిప్ పరీక్షను సెప్టెంబర్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం విద్యాసంవత్సరంలో 6వ తరగతి నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులు అర్హులన్నారు. వీరందరికీ గడిచిన విద్యా సంవత్సరం 2023-24లో 60 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మార్కులలో 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఈ పరీక్ష రెండు విభాగాలుగా ఉంటుందని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రూ.6000 స్కాలర్‌షిప్ అందిస్తారన్నారు. ఆసక్తిగల విద్యార్థులు వ్యక్తిగతంగా/పాఠశాల ప్రిన్సిపాల్ ద్వారా ఫిలాటలీ డిపాజిట్ అకౌంట్‌ను రూ.200తో సెప్టెంబర్ 19వ తేదీలో లోపల కర్నూలు ప్రధాన తపాలా కార్యాలయంలో దరఖాస్తు జతపరచి ఒక కవరులో పోస్టు మాస్టర్ జనరల్, కర్నూలు రీజియన్, కర్నూలు-518002కు పంపాలన్నారు.

ట్రావెల్ బస్సుకు భారీ జరిమానా

డోన్(రూరల్), ఆగస్టు 23: రోడ్ ట్యాక్స్ కట్టకుండా తిరుగుతున్న ట్రావెల్ బస్సుకు భారీ జరిమానా విధించారు. డోన్ పట్టణ సమీపంలోని హైవేపై ఇన్‌చార్జి ఆర్టీవో అధికారి పి. నాగేంద్రరావు తనిఖీలు నిర్వహించారు. అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ట్రావెల్ బస్సు కోయంబత్తూరు నుంచి హైదరాబాదు వెళ్తుండగా.. రాష్ట్రానికి కట్టాల్సిన రోడ్ ట్యాక్స్ కట్టలేదని గుర్తించిన డోన్ ఇన్‌చార్జి ఆర్టీవో ట్రావెల్ బస్సుకు రూ.2,76,500 జరిమానా విధించినట్లు తెలిపారు.

దొంగ అరెస్టు

ఆలూరు, ఆగస్టు 23: ఆలూరు సర్కిల్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం కడదర బెంచి గ్రామానికి చెందిన భాస్కరాచారి అనే వ్యక్తిని శుక్రవారం మొలగవల్లి క్రాస్ వద్ద అరెస్టు చేసినట్లు ఆలూరు సీఐ శ్రీనివాస నాయక్, ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు. అతని వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోతో పాటు 31వేలు నగదు స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలి పారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి, కుమారుడికి గాయాలు

ఎమ్మిగనూరు, ఆగస్టు 23: మండల పరిధిలోని ఎర్రకోట గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి దావీదు (36) మృతి చెందగా, కుమారుడు చరణ్ తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఎర్రకోటకు చెందిన దావీదు ఎమ్మిగనూరులో పని ముగించుకొని కుమారుడితో కలిసి మోటర్‌సైకిల్‌పై స్వగ్రామానికి బయలుదేరాడు. గ్రామ స మీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో దావీదు అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పీజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

కర్నూలు(అర్బన్), ఆగస్టు 23: రాయలసీమ యూనివ ర్సిటీ పరిధిలో మార్చిలో నిర్వహించిన పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాలను పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు విడుదల చేశారు. రెగ్యులర్ విభాగంలో 93 మందికి 89, యూనివర్సిటీ విభాగంలో 244కు 234, సప్లిమెంటరీ విభాగంలో 35కు 26, యూనివర్సరీ విభాగంలో 38కి 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

అక్రమ మద్యం ధ్వంసం

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 23 : ఎమ్మిగనూరు సెబ్ స్టేషన్ పరిధిలోని, ఎమ్మిగనూరు మండలం బనవాసి దగ్గరలో సెబ్ పోలీసులు గతంలో పట్టుకున్న అక్రమ మద్యాన్ని శుక్రవారం ధ్వంసం చేశారు. సెబ్ ఎఈఎస్ వినోద్‌కుమార్ సమక్షంలో 12డిపిఎల్ కేసులలో 54.72 లీటర్లు, 77ఎన్‌డిపిఎల్ కేసులలో మొత్తం 2293.68 లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేశారు. వీటి విలువ మార్కెట్లో సుమారు రూ 10,59,700 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ ఐ భార్గవ్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ: పత్తికొండ సెబ్ సర్కిల్ పరిధిలో పట్టుబడ్డ అక్రమ మద్యాన్ని శుక్రవారం వాహనాలతో ధ్వంసం చేశారు. సెబ్ డిఎస్పీ విరాట్‌కుమార్ నేతృత్వంలో సువర్ణలత, సిబ్బంది స్థానిక బైపాస్ రోడ్డులో మద్యాన్ని ధ్వంసం చేశారు.

కోసిగి: కోసిగి మండల పరిధిలోని సాతనూరు పంప్ హౌస్ దగ్గర సాతనూరు గ్రామానికి చెందిన కె. గోవిందరాజులు బైక్‌పై అక్రమ కర్ణాటక మద్యం 768 టెట్రా మద్యం ప్యాకెట్లను తీసుకువస్తుండగా.. దాడులు చేసి పట్టుకున్నట్లు సెబ్ సీఐ మహబూబ్‌బాషా, ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. అలాగే కోసిగి ఆర్టీసీ బస్టాండు వెనుకాల కొరివి హనుమప్ప అనే వ్యక్తి వద్ద నుంచి 107 టెట్రా ప్యాకెట్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు కర్నూలు డీటీఎఫ్ సెబ్ సీఐ ఈరన్నస్వామి తెలిపారు.



అక్రమ మద్యాన్ని ధ్వంసం చేస్తున్న అధికారులు

సచివాలయ ఉద్యోగిపై ఆకతాయిల దాడి
పోలీసులకు ఫిర్యాదు

ఆదోని, ఆగస్టు 23: ఆదోని పట్టణంలోని 28వ వార్డు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగిపై శనివారం ఆకతాయిలు దాడి చేశారు. సచివాలయ ఉద్యోగి ప్రవీణ్ చిన్న మార్కెట్ ప్రాంతంలో బైక్‌పై వెళుతుండగా ఎదురుగా రాంగ్ రూట్‌లో మరో బైక్‌పై ముగ్గురు ఆకతాయిలు వచ్చి ఆయన బైక్‌ను ఢీకొట్టారు. రాంగ్ రూట్‌లో రావడం ఏమిటని ప్రవీణ్ ప్రశ్నించడంతో ఆయనపై దాడి చేశారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.



గాయాలతో బాధితుడు ప్రవీణ్

బీజేపీ సభ్యత్వ నమోదు శిక్షణ



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న కునిగిరి నీలకంఠ

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 23 : ఎమ్మిగనూరు పట్టణంలో బీజేపీ జిల్లా సభ్యత్వ నమోదు శిక్షణా కార్యక్రమం కుర్ని కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలపై సీరియస్

కర్నూలు(అర్బన్), ఆగస్టు 23: పూడిచెర్ల గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఓర్వకల్లు మండలంలోని పూడిచెర్ల ప్రాంతంలో ఆకస్మికంగా తనిఖీలు చేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి మట్టి తరలిస్తున్న 3 టిప్పర్లు సీజ్ చేసి ఓర్వకల్లు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సదరు ప్రాంతంలో మట్టిని ఎయిర్‌పోర్టు కోసం తరలించారని, మరో మారు ఏపీఐఐసీ నిర్మాణాలకు వాడేందుకు మట్టిని తవ్వుతున్నామన్న కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేస్తామన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కర్నూలు, ఆగస్టు 23: వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శేఖర్ (48) అనే వ్యక్తి శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన భార్య మహేశ్వరి ఐదేళ్ల కింద కుటుంబ కలహాలతో విడిపోయింది. శేఖర్ మద్యానికి బానిస అయ్యాడు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. బంధువులు గుర్తించి ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

కర్నూలు, ఆగస్టు 23: టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానిక గీతాముఖర్జీనగర్‌కు చెందిన విద్యార్థిని సెయింట్ జోసెఫ్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. శుక్రవారం పరీక్షలో కాపీయింగ్‌కు పాల్పడటంతో అధ్యాపకులు ఆ విద్యార్థినిని మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన ఆ విద్యార్థిని భవనంపై నుంచి కిందకు దూకింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలైన ఆ విద్యార్థిని ఆసుపత్రిలో చేర్పించారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

గోనెగండ్ల, ఆగస్టు 23: అనుమానాస్పద స్థితిలో ఆస్పరి మండలం వలగొండ గ్రామానికి చెందిన కురువ లచ్చపోలు పెద్ద రంగన్న(46) చిన్నమరివీడు గ్రామంలో దస్తగిరయ్య పూజారి కాశింస్వామి దర్గ దగ్గర మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. తన భర్త మృతి అనుమానాస్పదమని అతని భార్య ఈశ్వరమ్మ అన్నది. వలగొండ గ్రామాని చెందిన ఈశ్వరమ్మకు గత కొన్ని నెలలుగా కళ్ల నొప్పులు ఉండేవి. పలు చోట్ల వైద్యం చేయించినా వ్యాధి నయం కాలేదు. అయితే వారి సమీప బంధువు నాగరాజుతో కలిసి గోనెగండ్ల మండలం చిన్నమరివీడు గ్రామానికి చెందిన దస్తగిరయ్య పూజారి కాశింస్వామికి పూజలు చేయడానికి భార్యతో కలిసి వెళ్లాడు. అయినా ఈశ్వరమ్మకు వ్యాధి నయం కాలేదు. దీంతో కాశింసామి తమ ఇంటికి వచ్చి పూజలు చేయడానికి కొంత డబ్బు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. 20వతేది కాశింస్వామి, బోదేపాడు గ్రామానికి చెందిన ప్రభాకర్, నెల్లిబండ గ్రామానికి చెందిన శివ.. నాగరాజుతో కలిసి ఈశ్వరమ్మ ఇంట్లో 40 చోట్ల గుంతలు తవ్వి ప్రత్యేక పూజలు చేశారు. 21వ తేదిన సాయంత్రం ఈశ్వరమ్మ భర్త పెద్ద రంగన్నకు గొంతునొప్పి, ఛాతీ నొప్పి వచ్చింది. 22వ తేది గురువారం సాయంత్రం చిన్నమరివీడు గ్రామంలోని దస్తగిరయ్యస్వామి దర్గ దగ్గరకు ఆటోలో పెద్ద రంగన్నను తీసుకువెళ్లారు. అక్కడ నొప్పి ఎక్కువై మృతి చెందాడు. అయితే తన భర్త మరణంపట్ల అనుమానం ఉందని ఈశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొన్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.



పెద్ద రంగన్న (ఫైల్)

వెటర్నరీ డాక్టరుపై ఫిర్యాదు
ఎంక్వైరీ నివేదిక ప్రభుత్వానికి అందజేత

కర్నూలు(అగ్రికల్చర్), ఆగస్టు 23: కల్లూరు వెటర్నరీ హాస్పిటల్‌లో పని చేస్తున్న ఏడీహెచ్ వైద్యుడు పార్థసారధిపై ఇటీవల కొంత మంది మహిళా ఉద్యోగులు, యూనియన్ నాయకులు ఏడీహెచ్ తమను దుర్భాషలాడాడని పశుసంవర్ధకశాఖ జేడీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. వ్యవహారంపై ఇటీవల జేడీ శ్రీనివాస్ ఫిర్యాదు చేసిన వారిని విచారించారు. అనంతరం నివేదికలను ప్రభుత్వానికి పంపామని శుక్రవారం విలేకరులకు జేడీ శ్రీనివాస్ తెలిపారు.

రాఘవేంద్రుడి సన్నిధిలో కర్ణాటక రాష్ట్ర మంత్రి

మంత్రాలయం, ఆగస్టు 23 : కర్ణాటక రాష్ట్ర మంత్రి మంకల్ ఎస్ వైద్య సతీసమేతంగా శుక్రవారం మంత్రాలయం వచ్చి రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వీరికి మహా ముఖ ద్వారం వద్ద మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, వెంటేష్ జోషి, శ్రీపతి ఆచార్ స్వాగతం పలికారు. మంత్రి గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని పూజలు చేశారు. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు మెమెంటో, శేష వస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు.

రైలు నుంచి జారిపడి తమిళనాడు వాసి మృతి

కోసిగి, ఆగస్టు 23: కోసిగి రైల్వేస్టేషన్ సమీపంలోని షిరిడీ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తమిళనాడులోని నమశివయ్యపురం చోలమీయుడు ప్రాంతానికి చెందిన కమలాకణ్ణన్ అనే వ్యక్తి మృతి చెందాడు. కోసిగి రైల్వేస్టేషన్ మాస్టర్ తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో షిరిడీ ఎక్స్‌ప్రెస్(రైలు నం:22602) ట్రైన్ కోసిగి రైల్వే స్టేషన్ మీదుగా వెళ్తున్న సమయంలో తమిళనాడుకు చెందిన కమలాకణ్ణన్ ప్రమాదవశాత్తు కిందకు జారిపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన రెండుకాళ్లు పూర్తిగా తెగిపోయాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

పదేళ్లుగా పాతుకుపోయారు

- ఒకే మండలంలో తిష్టవేసిన ఉద్యోగులు
- గ్రేడ్ల వారీగా దక్కని పోస్టింగులు
- బదిలీలు తప్పనిసరి కావడంతో పైరవీలు



కర్నూలు(కలెక్టరేట్), ఆగస్టు 23: జిల్లాలో గ్రామ పంచాయతీలు 484 ఉన్నాయి. గ్రేడ్-1లో 17, గ్రేడ్-3లో 67, గ్రేడ్-4లో 137, గ్రేడ్-5లో 193, గ్రేడ్-382లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు 450 మంది పని చేస్తున్నారు. జిల్లాలోని కొంత మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఒకే మండలంలో అనేక సంవత్సరాలుగా తిష్ట వేశారు. ప్రభుత్వాలు మారినా తాము మాత్రం ఇక్కడే ఉంటా.. మరో చోటకు వెళ్లేది లేదంటూ కొందరు ఉద్యోగులు పట్టుపడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొంత మంది అధికారులు జీతం ఒక చోట, బాధ్యతలు మాత్రం మరొక చోట నిర్వహిస్తున్నారు. చిన్న గ్రామ పంచాయతీలలో పెద్ద గ్రేడ్ కలిగిన పంచాయతీ కార్యదర్శులు పని చేస్తున్నారు. కొందరు తమ విధులు నిర్వర్తించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ మండలం దాటకుండా ఏళ్లకుతరబడి పాతుకుపోయారు. గ్రామ పంచాయతీలను క్లస్టర్ హెడ్ క్వార్టర్స్ గానూ, క్లస్టర్ గ్రామ పంచాయతీలుగా విభజించారు. క్లస్టర్ హెడ్ క్వార్టర్స్‌లో గ్రేడ్ 1-4 వారిని నియమించవచ్చు. క్లస్టర్ గ్రామ పంచాయతీలలో మాత్రం కచ్చితంగా గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులను మాత్రమే నియమించాలి. గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలను ఉల్లంఘించి అనేక మంది పంచాయతీ కార్యదర్శులకు ఇష్టమైన చోటకు పోస్టింగులు కేటాయించారు. కల్లూరులో నలుగురు, కర్నూలులో ఆరుగురు డిప్యుటేషన్‌పై ఒకరు వీఆర్వోలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఐదు సచివాలయాలకు కలిపి ఒక వీఆర్వోను ఇన్‌చార్జిగా కొనసాగిస్తున్నారు. చాలా మంది వీఆర్వోలు సచివాలయం మ్యాపింగ్ చేసుకోకుండా తహసీల్దార్ ఆఫీసులో నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బదిలీలకు దరఖాస్తులు: సంబంధిత శాఖలో ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి బదిలీ తప్పనిసరి అని చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ తహసీల్దార్లు 2, సీనియర్ అసిస్టెంట్లు 5, జూనియర్ అసిస్టెట్లు 10, గ్రేడ్-2, వీఆర్వోలు 66, రిక్వెస్టు బదిలీల కోసం వందమంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీరాజ్ శాఖలో డీఎల్‌పీవో ఒకరు, ఏవోలు ఇద్దరు, గ్రేడ్-1 ఇద్దరు, గ్రేడ్-3 (14 మంది), గ్రేడ్-4 (19 మంది), జూనియర్ అసిస్టెంట్లు ముగ్గురు ఐదు సంవత్సరాలకు పైగా సంబంధిత శాఖలో సర్వీసు పూర్తి చేసుకున్నారు. భూసర్వే శాఖకు సంబంధించి మండల సర్వేలో ఏడుగురు, స్పెషల్ సర్వేయరు ఒకరు సంబంధిత శాఖలో ఐదు సంవత్సరాలు సర్వీసును పూర్తి చేసుకున్నారు. ఇలా మొత్తం మీద ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

పోలీసు కుటుంబాల సంక్షేమానికి కృషి: ఎస్పీ

నంద్యాల క్రైం, ఆగస్టు 23: పోలీస్ శాఖలో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. మరణించిన కానిస్టేబుళ్ల కుటుంబాలతో శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి జీవన విధానం, కుటుంబాల సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఇంతవరకు వచ్చిన బెనిఫిట్స్, రావాల్సిన బెనిఫిట్స్ వివరాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు సంబంధించిన ధ్రువపత్రాలు త్వరగా జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ వివిధ అనారోగ్య కారణాలవల్ల పదిమందిని కోల్పోవడం బాధాకరమన్నారు. సమస్యలేవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అడిషనల్ ఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్, ఏఏవో నిజాముద్దీన్, సూపరింటెండెంట్ కవిత, ఖాదర్‌వలి, ఎస్పీ సీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 10మంది పోలీస్ సిబ్బంది మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీలపై ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. వారి సమస్యలు విన్న ఎస్పీ తగిన పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

డీఈఈగా సుబ్రహ్మణ్యం బాధ్యతలు



నంద్యాల రూరల్, ఆగస్టు 23: నంద్యాల డివిజన్ విద్యుత్‌శాఖ డీఈఈగా సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డీఈఈ సతీష్‌కుమార్‌రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సతీష్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. తిరుపతి కార్పోరేట్ ఎనర్జీ ఆడిట్ విభాగంలో డీఈఈగా విధులు నిర్వహిస్తూ బదిలీపై నంద్యాలకు వచ్చారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది విధుల పట్ల అనుసరించాల్సిన విధానాలను వివరించారు. శాఖాపరమైన అంశాలపై చర్చించారు.

దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలి: సీపీఎం

నందికొట్కూరు రూరల్, ఆగస్టు 23: భారీ వర్షాలకు రైతుల పంటలు నీట మునిగి రైతులకు ఎంతో నష్టం వాటిల్లిందని, వాటిని అంచనాలు వేసి నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా నాయకులు నాగేశ్వరావు డిమాండ్ చేశారు. నందికొట్కూరు, జాతీయ రహదారి వెంట, మద్దిగట్ల, నాగటూరు, గ్రామాల పరిధిలో నీటమునిగిన పంటలను పరిశీలించారు. ముఖ్యంగా జాతీయ రహదారి 340సి పనుల్లో భాగంగా చిన్న చిన్న బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మిస్తుండడంతో రోడ్డు పక్కన గల చేతికి అందే పంటలు నీటమునిగాయని అన్నారు. నాయకులు పక్కీర్ సాహెబ్, గోపాలకృష్ణ, భాస్కర్‌రెడ్డితో పాటు పుల్లారెడ్డి, మాబు, మౌలాలి, వేణు, సుంకన్న గోకారి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి: ఈఈ

నంద్యాల రూరల్, ఆగస్టు 23: విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలని నంద్యాల డివిజన్ విద్యుత్‌శాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు మూడు రకాలుగా సంభవిస్తాయని అన్నారు. శాఖాపరమైన వాటిలో సిబ్బంది పనులు చేసేటపుడు తప్పనిసరిగా ఎల్‌సీ తీసుకోవాలని సూచించారు. పనులు పూర్తి కాగానే ఎల్‌సీపై పరిపూర్ణ సమాచారం తీసుకోవాలన్నారు. ప్రతిఒక్క సిబ్బంది విధులలో బ్లౌజ్‌లతో పాటు, ఉపకరణాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. గృహాలలో ఐఎస్ఐ మార్క్ కల్గిన పరికరాలను వాడాలన్నారు. విద్యుత్ అధికారుల అనుమతి లేకుండా విద్యుత్ పనులు చేయకూడదన్నారు. విద్యుత్ స్తంభాల నుంచి వేలాడుతున్న విద్యుత్ తీగలు కాని, వాలిన స్తంభాలు కనబడితే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ప్రతి ఎకరాకు సాగునీరు: ఎమ్మెల్యే

పాములపాడు, ఆగస్టు 23: రైతులు పంటసాగుకు ప్రతి ఎకరాకు నీరందించే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని ఇస్కాల లిఫ్ట్ ఇరిగేషన్ శుక్రవారం ప్రారంభించి రెండువేల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేసి రైతుల బీడు భూములను బంగారు భూములుగా మార్చిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. ఇస్కాల గ్రామంలోని శ్రీనివాసులుతో పాటు మరో 20 కుటుంబాలు ఎంఎల్ఏ సమక్షంలో టీడీపీలో చేరారు వీరికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈఈ నాగార్జున, డిఈ నారయణరెడ్డి, జెఈ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు చెల్లె హరినాదరెడి నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి, కలిముల్ల, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, చిన్న వెంకటరెడ్డి, గోవిందు, చంద్రశేఖర్, మధుకృష్ణ, లక్ష్మీకాంతరెడ్డి, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

'అధిక ధరకు విక్రయిస్తే చర్యలు'

వెలుగోడు, ఆగస్టు 23: ఎరువుల కొరత చూపించి అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ ఆంజనేయ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. దుకాణాల్లో రికార్డులను పరిశీలించి గోదాములలోని ఎరువుల స్టాకును తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయిస్తే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. ఏవో పవన్‌కుమార్, సిబ్బంది నాగమణి పాల్గొన్నారు.

'వ్యాధుల నివారణపై అవగాహన ఉండాలి'

ఆత్మకూరు, ఆగస్టు 23: వ్యాధుల నివారణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని టీబీ సూపర్‌వైజర్ చెరుకు రవికుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీబీ, ఎయిడ్స్ వ్యాధుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఊపిరితిత్తులకే కాకుండా శరీరంలోని గోళ్లు, వెంట్రుకలకు తప్ప అన్ని భాగాలకు క్షయవ్యాధి సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. అయితే సరైన చికిత్సతో పాటు మందులను క్రమంగా వాడితే క్షయవ్యాధిని నయం చేయవచ్చునని చెప్పారు. అనంతరం సంపూర్ణ సురక్షా కేంద్రం మేనేజర్ జబీవుల్లా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు సరైన మందులు లేనప్పటికీ నివారణ మార్గాలు ఉన్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకలో రక్తదాన శిబిరం



రక్తదాతకు ప్రశంసా పత్రం అందిస్తున్న వధూవరులు

మహానంది, ఆగస్టు 23: మహానందిలో జరిగిన ఓ వివాహ వేడుక సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన మహేష్‌కు బేతంచర్ల మండలం గూటుపల్లికి చెందిన హేమ లత వివాహం స్థానిక టీటీడీ కల్యాణ మంటపంలో జరిగింది. వారి పెళ్లికి హాజ రైన మిత్రులు, బంధువులు 19 మంది చేత రక్తదానం చేయించారు. రక్త దానంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకే తమ పెళ్లిల్లో ఈ కార్య క్రమం చేపట్టినట్లు నూతన వధూవరులు తెలిపారు. రక్తదానం చేసిన పలువు రిని అభినందించారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ బ్యాంక్‌కు తరలించారు.

'బదిలీలు వెంటనే చేపట్టాలి'

నంద్యాల (నూనెపల్లె), ఆగస్టు 23: మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని ఏపీఎం టీఎఫ్ పట్టణ శాఖ అధ్యక్షుడు పుల్లయ్య నాయక్, కార్యదర్శి మహేంద్రరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నంద్యాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మున్సిపల్ ఉపాధ్యాయులకు మేలు చేయని జీవో నెంబర్లు 84, 117లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 3 సంవత్సరాల నుంచి పదోన్నతులు, 5 సంవత్సరాల నుంచి బదిలీలు మున్సిపల్ ఉపాధ్యాయులకు చేపట్టలేదని అన్నారు. ఈశ్వర్‌రెడ్డి, రవితేజ, నాగ వెంకటేశ్వర్లు, నాగేశ్వరనాయుడు తదితతరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు



కరివేనలో మాట్లాడుతున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



పాణ్యం గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత



జూపాడుబంగ్లాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

పాణ్యం, ఆగస్టు 23: సర్పంచ్‌లను వైసీపీ ప్రభుత్వం ఉత్సవ విగ్రహాల్లా మార్చిందని, అయితే కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తోందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. మన పంచాయతీ, మన సాధికారత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాణ్యంలోని వీరనారాయణస్వామి ఆలయం ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో ఈవో సువర్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలకు అందాల్సిన ఫైనాన్స్ నిధులు పక్కదారి మళ్లించిందని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో జిల్లాకు రూ.26 కోట్లు నిధులు జడ్పీ, పంచాయతీ రాజ్ ద్వారా మంజూరయ్యాయని చెప్పారు. పాణ్యం అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. మాజీ ఉపసర్పంచ్ రమణమూర్తి మాట్లాడుతూ మండలంలో విద్యుత్ కోతలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామ సభలో ప్రజలు పలు సమస్యలపై వినతులు సమర్పించారు. సర్పంచ్ పల్లవి, ఎంపీపీ ఉసేన్‌బీ, డీపీవో మంజులావాణి, ఎంపీటీసీ రంగరమేష్, భాస్కరరెడ్డి, ఉపసర్పంచ్ చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీవో దస్తగిరి, ఏపీవో విజయరాణి, తహసీల్దారు నరేంద్రనాథరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, సీఐ కిరణ్ కుమార్‌రెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆనందరావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

● ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఎమ్మెల్యే గౌరుచరిత టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

అర్హులందరికీ పనులు: ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరురూరల్: ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికీ పనులు కల్పించి ఉపాధితో జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని కరివేన గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరికి వంద రోజుల పనులు కల్పిస్తామన్నారు. గ్రామంలో చేపట్టాల్సిన పనులపై చర్చించి తీర్మానాలు చేశారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతి, చెరువుల అభివృద్ధి, చెత్త సంపద కేంద్రాల వినియోగంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సిద్దాపురం ఎత్తి పోతల పథకాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో సిద్దాపురానికి ఎత్తి పోతల నీరు రాక రైతులకు సమస్యగా మారిందన్నారు. త్వరలోనే నిధులు సమకూర్చి పనులు చేయించి సిద్దాపురం ఎత్తి పోతల ద్వారా రైతులకు సాగు నీరందేలా కృషి చేస్తానన్నారు. అలాగే ఆత్మకూరు పట్టణంతో పాటు కరివేన గ్రామానికి తాగునీటిని అందించేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.116 కోట్లతో నాన్‌అమృత్ కింద మంజూరు చేయించినప్పటికీ ఆ పనులు వైసిపి ప్రభుత్వంలో నిలిచిపోయాయన్నారు. తిరిగి ఆ పథకానికి నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తానన్నారు. కరివేన గ్రామానికి అంతర్గత రహదారుల నిర్మాణం కోసం రూ2.25 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయ లక్ష్మి, ఆర్డీవో దాసు, ఎంపీడీవో మోహన్‌కుమార్, సర్పంచ్ మాణిక్యమ్మ, ఎంపీపీ తిరుపాలమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు శివప్రసాదరెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ శివరామిరెడ్డి, టీడీపీ నాయకులు గోవిందరెడ్డి, శరత్‌బాబు, దినకర్, రవినాయక్, కొండలరావు, నాగేంద్రుడు, శివశంకరశర్మ, శేషన్న, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల నిధులను కొల్లగొట్టిన దుర్మార్గుడు జగన్: ఎమ్మెల్యే జయసూర్య

జూపాడుబంగ్లా: కేంద్రప్రభుత్వం గ్రామ సర్పంచులకు విడుదల చేసిన నిధులను కొల్లగొట్టి గ్రామాల అభివృద్ధికి అడ్డుపడిన దుర్మార్గుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ప్రజల సమక్షంలోనే పనులను గుర్తించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు చేయాలనే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆదేశాలనూసారం శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. జూపాడుబంగ్లా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. జూపాడుబంగ్లాలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రెండో విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రానికి విడుదల చేయగా, ఎటువంటి గ్రామసభలు నిర్వహించకుండా బ్యాంకుఖాతాలకు జమ చేయకుండా గత ప్రభుత్వంలో జగన్ నిధులను పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. అధికారులు కూడా వైసీపీ ప్రభుత్వంలో బాధ్యతారాహిత్యంగా పనిచేశారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ ఆర్థికసంవత్సరంలో ప్రణాళికాబద్ధంగా పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపడుతామన్నారు. ప్రతి పనిని ప్రజల సమక్షంలో పనులకు గ్రామ తీర్మానాలు చేసి అభివృద్ధి చేస్తామని చెప్పారు. జూపాడుబంగ్లా గ్రామపంచాయతీలో ప్రాధాన్యత కలిగిన రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలకు తీర్మానం చేయగా ఆమోదించారు. ఉపాధి కూలీలకు పనికల్పించేందుకు 138 పనులకు ఆమోదం తెలిపారు. సర్పంచ్ బాలయ్య, ఎంపీటీసీ వెంకటమ్మ, ఎంపీపీ సువర్ణమ్మ, మండల ప్రత్యేక అధికారి రాజు, తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడీవో నూర్జహాన్, పంచాయతీ కార్యదర్శి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులు గుర్తించాలి: డిప్యూటీ కలెక్టర్

నందికొట్కూరు రూరల్: రైతులకు ఉపయోగపడేలా జాతీయ ఉపాధిహామీ పథకం కింద పనులు గుర్తించాలని నియోజకవర్గ అభివృద్ధి అధికారి, నంద్యాల డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం కింద పనులను గుర్తించడానికి గ్రామసభలు నిర్వహించారు. మొదటగా వడ్డెమాను గ్రామంలో ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వడ్డెమానుతో దామగట్ల, బొళ్లవరం గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలకు అధికారులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ చెరువులు, ప్రధాన జలాశయాలు, పంట కాలువల్లో పూడికతీత, ఫీడర్ కాలువల నిర్మాణం, కొత్త పంట కాలువల తవ్వకం, నర్సరీల పెంపకం, పొలాలకు రక్షణ కందకాలు, రైతులు పొలాల్లో నీటికుంట ఏర్పాటు, భూమి చదును, వంటి దాదాపుగా 46 రకాల పనులను గుర్తించి రైతులకు అనుసంధానం చేయాలన్నారు. కనీస వేతనం రూ.300 పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులందరికీ పనులు కల్పించాలని, అలాగే వివిధ సమస్యలు పరిష్కరించాలని బొళ్లవరంలో సీపీఎం నాయకులు డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. డిప్యూటీ తహసీల్దార్ సోమేశ్వరమ్మ, ఎంపీడీవో శోభారాణి, సర్పంచ్ రామచంద్రుడు, కార్యదర్శి భాగ్యలక్ష్మి సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి: జేసీ

మహానంది: ప్రతి ఒక్క అధికారితో పాటు ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పని చేయాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తెలిపారు. శుక్రవారం మహానంది మండలం ఎం. తిమ్మాపురంలో గ్రామ సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో జేసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం గ్రామ సభ లక్ష్యం గురించి జేసీ ప్రజలకు వివరించారు. తహసీల్దార్ రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు, గాజులపల్లిలో జరిగిన గ్రామ సభలో ఎంపీపీ యశస్విని, గోపవరంలో గ్రామ సర్పంచ్ సుదర్శనం, ప్రత్యేక అధికారి రాముడు, పంచాయతీ కార్యదర్శి కలువ భాస్కర్ పాల్గొన్నారు. సీసీ రోడ్లకు రూ.15 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.



బొల్లవరంలో డిప్యూటీ కలెక్టర్ సుధారాణికి వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

అలాగే మసీదుపురంలో టీడీపీ నాయకుడు సరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, బుక్కాపురంలో ఎంఈఓ రామసుబ్బయ్య, అబ్బీపురంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవితలు ప్రత్యేక అధికారులుగా గ్రామ సభలకు హాజరయ్యారు.

గ్రామాల్లో సభలు

వెలుగోడు: ఉపాధి కూలీలకు వంద రోజుల పని కల్పించడమే ధ్యేయమని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారులు గ్రామ సభను నిర్వహించారు. సర్పంచ్ జయపాల్, తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, టీడీపీ నాయకులు శంకర్‌రెడ్డి, ఎల్లాల క్రిష్ణుడు, ఖలీల్, హిదాయత్, జనసేన నాయకులు షాలు బాషా, బీజేపీ నాయకులు ప్రతాప్, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

మిడుతూరు: తలముడిపి, మిడుతూరు, చౌట్కూరు, దేవనూరు, కడుమూరు తదితర గ్రామాల్లో గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. మిడుతూరు గ్రామంలో గ్రామ సర్పంచు జయలక్ష్మమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు ఎంపీడీవో నాగేశాచలరెడ్డి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, టిడీపీ నాయకులు తువ్వా భగీరథ రెడ్డి, తువ్వా అయ్యపు రెడ్డి, ఉపసర్పంచు తువ్వా లోకేశ్వర రెడ్డి హాజరయ్యారు. గ్రామాల్లో పలు సమస్యలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

జూపాడుబంగ్లా: కూటమీ ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి జరగడం సంతోషకరమని వెలుగు ఏపీఎం అంబమ్మ అన్నారు. మండలంలోని తూడిచర్ల గ్రామంలో సర్పంచ్‌బాలమద్దిలేటి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. రాష్ట్రతొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో చేపట్టే పనులపై గ్రామసభలో చర్చించి తీర్మానాలు చేశారు. పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు రాముడు సంపత్‌యాదవ్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

పాములపాడు: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మండల అధికారులు గ్రా సభలు నిర్వహించారు. గ్రామ సభలలో ఉపాధి హామీ పనులు, గ్రామంలో సీసీ రోడ్లు తదితర సమస్యలపై అధికారులకు అర్జీలు అందించారు. దాదాపు అన్ని గ్రామాల్లో ఎంపీడీవో గోపీకృష్ణ పర్యవేక్షణలో గ్రామసభలు సజావుగా నిర్వహించారు.

కొత్తపల్లి: గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో మేరీ, తహసీల్దార్ ఉమారాణి అధికారులు, సర్పంచులకు సూచించారు. శుక్రవారం మండలంలోని 12 గ్రామ పంచాయితీల్లో స్థానిక సర్పంచుల అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పంచాయతీ కన్వీనర్ల పర్యవేక్షణలో గ్రామ సభలు నిర్వహించారు. కొత్తపల్లి, శివపురం గ్రామ సభల్లో తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధిపై నిర్వహించిన గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎంపీపీ కె.సుమలత, జడ్పీటీసీ సోముల సుధాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి చింతామణి, మండల అధికారులు మహేష్, త్రిలింగేశ్వరరెడ్డి, పెద్దన్న, అశోక్ కుమార్, ఇనయతుల్లా, రాజునాయక్, పుల్లయ్య, నాగేశ్వరమ్మ, పాండురంగ నాయక్, శ్రీనివాసులతో పాటు పంచాయితీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గడివేముల: గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనింగ్ అధికారి రామచంద్ర అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను, గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే పనులను గ్రామ సభలో చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మాణాలు చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, వండుట్ల సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్‌మెంబర్ రఫిక్, కృష్ణయాదవ్, పంట రామచంద్రారెడ్డి, గని హర్షవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

గోస్పాడు: గ్రామాల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామసభలు గోస్పాడు మండలంలో విజయవంతమయ్యాయి. 15 గ్రామ పంచాయతీలలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్న అధికారులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తదితర నిర్మాణాలకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. తేళ్లపురి గ్రామ సభలో సర్పంచ్ కాటంరెడ్డి సుధామణి టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి తులశీశ్వరరెడ్డి, తహసీల్దారు షేక్‌మొహిద్దీన్, సర్పంచ్ ప్రమీల, జూలెపల్లిలో ఎంపీడీవో నాగఅనసూయ పాల్గొన్నారు.

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి



నంద్యాలలో నివాళి అర్పిస్తున్న జేసీ, అధికారులు



గడివేములలో..



ఆత్మకూరులో..

నంద్యాల (కల్చరల్), ఆగస్టు 23: నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాలు నందు శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జేసీ విష్ణుచరణ్ జ్యోతి ప్రజల్వన గావించి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం డీఆర్వో పద్మజ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి ముస్తాక్ అహ్మద్ పాల్గొని చిత్రపటానికి పుష్పాలంకరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

గడివేముల: మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి హైస్కూల్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీవీఎస్ విద్యాసాగర్, రాజరాజేశ్వరి హైస్కూల్‌లో కరస్పాండెంట్ రామేశ్వరరావు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ గురునాథం, రెవెన్యూ సిబ్బంది, రాజరాజేశ్వరి హైస్కూల్ ఏవో ఎంబీఎస్ రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: యువత శాస్త్రవిజ్ఞానంపై మక్కువం పెంచుకుని నూతన ఆవిష్కరణలను రూపొందించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతిబాయి పేర్కొన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. అధ్యాపకులు శివరామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, రాజశేఖరరెడ్డి ఉన్నారు.

● ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి బాయి పేర్కొన్నారు. శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అధ్యాపకులు రామకృష్ణారెడ్డి, తిరుపతమ్మ, కీర్తిచరణ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

వైభవంగా ఊయల సేవ



స్వామి, అమ్మవార్లకు ఊయల సేవ నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీశైలం, ఆగస్టు 23: శ్రీశైలం మహాక్షేత్రంలో లోకకల్యాణార్థం శుక్రవారం స్వామి, అమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ముందుగా మహాగణపతి పూజను చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లను ఊయలలో ఆశీనులనుజేసి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్రనామార్చన పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. శ్రీశైల క్షేత్ర గ్రామదేవత అంకాలమ్మకు శుక్రవారం లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ విశేష పూజలను దేవస్థానం నిర్వహించింది. అమ్మవారికి పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అలంకరణ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. శ్రీశైల దేవస్థానం ధర్మపథంలో భాగంగా నిర్వహిస్తున్న నిత్యకళారాధన కార్యక్రమంలో శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన డి. సురేఖ బృందంతో భరతనాట్యం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

మహానందిలో పల్లకీ సేవ




పల్లకీ సేవ నిర్వహిస్తున్న వేదపండితులు

మహానంది, ఆగస్టు 23: మహానంది క్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకీ సేవను వేదపండితులు, అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల విగ్రహాలను ప్రత్యేక పలకీపై ఆశీనులు చేశారు. అనం టతరం వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ మొదటి ప్రాకారంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని జరిపారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

పాములపాడు, ఆగస్టు 23: పాములపాడులోని పోలీస్ స్టేషన్‌లో రోడ్డ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్ఐ సురేశ్‌కుమార్ అవగాహన కల్పించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, మద్యం సేవించి ఆటోలు నడుపరాదని, రోడ్లపై ఇష్ట రాజ్యంగా ఆటోలు నిలపకూడదని సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాద పూర్వకంగా ఉండాలన్నారు.

'వైద్యురాలిని హత్య చేసిన వారిని శిక్షించాలి'



నందికొట్కూరులో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థినులు



పాణ్యం: ర్యాలీ నిర్వహిస్తున్న శాంతిరాం ఫార్మసీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు

నందికొట్కూరు, ఆగస్టు 23: కలకతాలో జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన వారిని శిక్షించాలని మహిళా సంఘం ఐద్వా, ఎస్ఎఫ్.ఐ, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని పటేల్ సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. మహిళా ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్.సాజిదాబీ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హరివర్ధన్, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బాబు మాట్లాడారు. వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని, దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం ఐద్వా నాయకురాలు జయరాణి, స్వామి నాయుడు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పాణ్యం: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యను నిరసిస్తూ శుక్రవారం శాంతిరాం ఫార్మసీ కళాశాల విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్‌చెట్టి మాటాడుతూ సమాజంలో ఇటువంటి సంఘటనలు నివారించడానికి అమ్మాయిలందరూ ఇతరులతో చర్చించాలన్నారు. ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాలలో కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



సీఐ, ఎస్ఐలతో మాట్లాడుతున్న ఎస్పీ

బేతంచెర్ల, ఆగస్టు 23: నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ అశోక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వలసలలో నీట మునిగిన పంటలు



నీట మునిగిన పంట

డోన్(రూరల్), ఆగస్టు 23: మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వలసల గ్రామంలో 30 ఎకరాలకుపైగా పంట నీట మునిగింది. గ్రామానికి చెందిన రైతులు రామాంజనేయులు, శ్రీరాములు, లక్ష్మీదేవి, రాంభూపాల్, రమణయ్య, చంద్ర తదితర రైతులు కంది, కొర్ర, సద్ద, వేరుశనగ, ఆముదాల పంటలు సాగు చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పొలాల్లో నీరు చేరి పంట అంతా పాడైపోయిందని రైతులు వాపోతున్నారు. పొలాల దగ్గరలోనే చెరువు కుంట ఉండటంతో వాటిలో చేరిన వర్షం నీరు పొలాల్లోకి రావడంతో పంటలు పూర్తిగా నాశనమైందని వాపోతున్నారు. చెరువు కుంటకు తూము ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

పంట నమోదు చేయించుకోవాలి

డోన్(రూరల్), ఆగస్టు 23: రైతులు పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని ఉద్యానశాఖ అధికారి జి.కళ్యాణి సూచించారు. మండలంలోని గోసానిపల్లె గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. బంతి, చామంతి పంటలతోపాటు క్యారెట్, క్యాబేజి, బీట్ రూట్ పంటలను ఆమె పరిశీలించారు.

'మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు'

రుద్రవరం, ఆగస్టు 23: మద్యం తాగి వాహనాలు నడపకూడదని, అలాచేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వరప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం రుద్రవరం ఉన్నత పాఠశాల సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. పిల్లలకు వాహనాలు ఇస్తే వాహన యజమాని, తల్లిదండ్రులు బాధ్యులు అవుతారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

రోడ్డు ఆక్రమణపై చర్యలు తీసుకోండి

కొలిమిగుండ్ల, ఆగస్టు 23: కొలిమిగుండ్లలో శాంతినగర్‌కు వెళ్లే రహదారి మొత్తం ఆక్రమణకు గురైందని, వీటిపై చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకులు గూడురు నాగేశ్వరరెడ్డి, ఉలువల నరసింహుడు, జనసేన, బీజేపీ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గ్రామ సభలో పాల్గొన్న పంచాయతీ అధికారులు, పశువైద్యాధికారి పద్మావతిల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. రోడ్డుకు అడ్డంగా నీటి తొట్టి, బండరాళ్లు, కంపచెట్లు ఉన్నాయన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

సంజామల, ఆగస్టు 23: ఆకుమళ్లలో ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ ఈఈ హరిగోపాల్ అన్నారు. శుక్రవారం ఏఈ బాల చంద్రుడుతో కలిసి ఆయన వివిధ దశల్లో ఉన్న ఇండ్లను పరిశీలించారు.

ఎస్ఐని కలిసిన టీడీపీ నాయకులు

సంజామల, ఆగస్టు 23: సంజామల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రమణయ్యను మండలంలోని పేరుసోమల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శ్రీనివాసులు తదితరులు శుక్రవారం కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

గుండెపోటుతో కౌలు రైతు మృతి

దొర్నిపాడు, ఆగస్టు 23: మండలంలోని దొర్నిపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు గోర్ల శ్రీనివాసులు(49) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. నారుమడికి మందు పిచికారీ చేస్తుండగా గుండె నొప్పి రావడంతో అక్కడే సొమ్మసిల్లిపోయారు. స్థానిక కూలీలు గమనించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వైద్యశాలకు తరలిస్తుండగా అప్పటికే మృతి చెందారని బంధువులు తెలిపారు. శ్రీనివాసులు మూడేళ్లుగా పొలం కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. ఆయనకు భార్య మహేశ్వరి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నాటుసారా విక్రేత అరెస్టు

సంజామల, ఆగస్టు 23: నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమణయ్య శుక్రవారం తెలిపారు. పేరుసోమల గ్రామానికి చెందిన బిరుసంటి కిశోర్ పేరుసోమల గ్రామంలో పోలీసులను చూసి పారిపోతుండగా అతడ్ని వెంబడించగా సంచిలో 32 నాటు సారా ప్యాకెట్లు దొరికాయని నిందితుడ్ని పంచనామా నిర్వహించి నాటుసారా ప్యాకెట్లను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

అవుకు, ఆగస్టు 23: మండలంలోని గడ్డమాకులపల్లె గ్రామ పరిసర ప్రాంతంలో నాటుసారా తయారు చేసే కేంద్రాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ రాజారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు బనగానపల్లె సీఐ మంజునాథ రెడ్డితో కలసి దాడులు జరిపామన్నారు. ఈ దాడుల్లో 4500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

కొలిమిగుండ్ల, ఆగస్టు 23: మండలంలోని తిమ్మనాయినిపేట సమీపంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7050 నగదును స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్క దేవతల గ్రామోత్సవం



అక్క దేవతలను ఊరేగిస్తున్న భక్తులు

కొలిమిగుండ్ల, ఆగస్టు 23: కొలిమిగుండ్లలో శుక్రవారం అక్కదేవతల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అక్క దేవతలను ప్రత్యేక పూల మాలలతో అలంకరించి, కొలిమిగుండ్లలోని ఎస్సీ కాలనీ నుంచి తేరు బజారు మీదుగా ఊరేగించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గ్రామాభివృద్ధికే సభలు

డీఎల్‌పీవో రాంబాబు

చాగలమర్రి, ఆగస్టు 23: గ్రామాల అభివృద్ధికే ప్రభుత్వం ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తోందని డీఎల్‌పీవో రాంబాబు తెలిపారు. శుక్రవారం చాగలమర్రి మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తులశమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి నిధులతో గ్రామాల్లో అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. పక్కా గృహాలకు విద్యుత్, తాగునీటి కనెక్షన్, మరుగుదొడ్ల సదుపాయం, మురుగు కాలువలు, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు, డంపింగ్‌యార్డ్‌ల నిర్వహణపై ప్రజలతో చర్చించారు. అంతర్గత రహదారుల నిర్మాణంతో పాటు ఇంకుడు గుంతలు, కుంటల నిర్మాణం, పశువుల పెంపకంపై చర్చించారు. 19 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులచే గ్రామసభలు నిర్వహించారు. ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్‌హుసేన్, ఎంపీపీ వీరభద్రుడు, ఎంపీడీవో మహబూబ్‌దౌల, ఉప సర్పంచ్ సోహెల్, ఈవోఆర్డీ తాహిర్‌హుసేన్, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

- సమస్యాత్మక గ్రామమైన గొడిగనూరులో ఆళ్లగడ్డ రూరల్ సీఐ కంబగిరి రాముడు, ఎస్ఐ రమేష్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించారు.

అవుకు: గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అవుకు పంచాయతీ కార్యాలయంలో ఎంపీ డీవో వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద గుర్రమ్మ, పశువైద్యాధికారి భారతీ దేవి, ఈవో అశ్వినీకుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

బనగానపల్లె: మండలంలోని పాతపాడు గ్రామంలో సర్పంచ్ మహేశ్వరరెడ్డి, మిట్టపల్లెలో సర్పంచ్ తులసిరెడ్డి, యర్రగుడిలో సర్పంచ్ వరలక్ష్మి, నందివర్గం, పలుకూరు, నందవరం, వెంకటాపురం, ఇల్లూరుకొత్తపేట, అప్పలాపురం, కైప, క్రిష్ణగిరి, చెర్లోకొత్తూరు, పసుపుల చిన్నరాజుపాలెం తాండా, యాగంటిపల్లె, మీరాపురం, టీరవోలు, చెర్వుపల్లె తదితర గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు, స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులకు సంబంధిచి చేపట్టాల్సిన పనులను గుర్తించి ఆమోదింపజేశారు.

బేతంచెర్ల: గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని బేతంచెర్ల ఎంపీడీవో వెంకన్న, తహసీల్దార్ ప్రకాశ్‌బాబు, ప్రత్యేక అధికారి శంషా దేవీలు అన్నారు. శుక్రవారం కొలుములపల్లె గ్రామ సభలో వారు పాల్గొని మాట్లాడారు. అధికారులు, సర్పంచులు పాల్గొని పలు సమస్యలపై చర్చించారు.

డోన్(రూరల్): ఉపాధి హామీ పథకం పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమలాపురం గ్రామ సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి, ఎన్‌ఆర్ ఈజీఎస్ ఏపీవో అబ్దుల్ షుకూర్ అన్నారు. శుక్రవారం కమలాపురం గ్రామంలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద చేపట్టే పనుల గురించి తీర్మానాలు చేశారు. అలాగే ఆవులదొడ్డి, వెంకటనాయునిపల్లె, చిన్నమల్కాపురం, ఎర్రగుంట్ల, వెంకటాపురం, గుమ్మకొండ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈసభల్లో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంజామల: ఉపాధి పనులపై అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి సోమశేఖర్ రెడ్డి ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులను సూచించారు. శుక్రవారం మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో విజయ్ కుమార్ రెడ్డి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో మండలస్థాయి అధికారులతో గ్రామ సభ నిర్వహించారు.

ఉయ్యాలవాడ: మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించటమే గ్రామ సభల లక్ష్యం అని జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి సునీల్ అన్నారు. శుక్రవారం ఉయ్యాలవాడలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యలు మొదలుకొని రైతుల పొలాలకు రస్తాలు ఏర్పాటు వరకు అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పీయం సూర్యఘర్ గురించి విద్యుత్ ఏఈ గుర్రప్ప సభలో వివరించారు. ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, ఎంపీడీవో ఉమమహేశ్వరరావు, తహసీల్దారు శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ మహింధర్‌రెడ్డి, ఉపాధి ఏపీవో రవిప్రకాష్, టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి శేఖర్‌రెడ్డి, నాయకులు ఆకుల నడిపి వెంటకసుబ్బయ్య, అర్జిగారి నరసింహుడు, వెంకటస్వామి పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య మాటల యుద్ధం: ఉయ్యాలవాడలో జరిగిన గ్రామ సభలో టీడీపీ వైసీపీ నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. గత ఐదేళ్లుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కాతా దస్తగిరి రెడ్డి అధికారుల దృష్టికి తెచ్చారు. దీనికి టీడీపీ నాయకుడు ఆకుల చిన్నసుబ్బయ్య స్పందించారు. గత ఐదుఏళ్లుగా ఉన్న వైసీపీ ప్రభుత్వంలో ఎందుకు నిర్మించలేక పోయారని ప్రశ్నించారు. దీంతో ఇద్దరి మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం జరిగింది. అధికారులు చొరవచూపు ఇద్దరికీ సర్దిచెప్పడంతో ఘర్షణ సద్దుమనిగింది.

ప్యాపిలి: పంచాయతీలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ఫజుల్ రహిమాన్ అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు లక్ష్మీదేవి, జడ్పీటీసీ శ్రీరామిరెడ్డి, ఉప సర్పంచు గడ్డం భువనేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ మండలంలోని గ్రామ సచివాలయాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభల్లో గ్రామాల అభివృద్ధిపై అధికారులు చర్చించారు. మండలంలోని కోటకందుకూరులో అధికారులు నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు గ్రామంలోని సమస్యలను వినతి పత్రాల ద్వారా సభలో అధికారులకు ఇచ్చారు. అనంతరం గ్రామాల్లో మురికి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి వాటిపై చర్చించి వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

శిరివెళ్ల: అందరి సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో కేవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. మన పంచాయతీ.. మన సాధికారతలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రతేక అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.



కోవెలకుంట్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో



రుద్రవరంలో..

రుద్రవరం: ఉపాధి హామీ పథకం గ్రామసభలు శుక్రవారం సాదాసీదాగా కొనసాగాయి. మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మండలం లోని రుద్రవరం, నాగలవరం, కొండమాయపల్లె గ్రామ సభలను ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానశాఖాధికారి నాగరాజు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు బాలరాజు, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



చాగలమర్రి గ్రామ సభలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో రాంబాబు



ఉయ్యాలవాడలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి సునీల్



దొర్నిపాడులో..

- రుద్రవరం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లను నిర్మించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నకంబలూరు గ్రామసభలో శుక్రవారం అధికారులకు మరుగుదొడ్ల నిర్మాణంపై వినతిపత్రం అందించారు.

కోవెలకుంట్ల: జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పనిదినాలు కల్పించాలని ఎంపీడీవో సయ్యదున్నీసా అన్నారు. శుక్రవారం కోవెలకుంట్ల పట్టణంలోని మేజరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎం.సరళ, ఉప సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఈవో గోపి నాథ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అబివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉదయం ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.

కొలిమిగుండ్ల: గ్రామ పంచాయతీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని కొలిమిగుండ్ల మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసయాదవ్, తహసీల్దార్ బాల ఈశ్వరరెడ్డి, ఎంపీడీవో ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నందిపాడు, తిమ్మనాయినిపేట, కల్వటాల గ్రామాల్లోని సభలను ప్రత్యేకాధికారి పరిశీలించారు. ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించారు. నందిపాడులో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు. కొలిమిగుండ్లలో గ్రామసభలో సర్పంచ్ శివ, టీడీపీ నాయకులు ఉలువల నరసింహుడు, గుడూరు నాగేశ్వరరెడ్డి, మహేశ్వరరెడ్డి, చంద్రమోహన్, జనసేన పెద్దయ్య, అధికారులు పాల్గొన్నారు.

దొర్నిపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఉమామహేశ్వరి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని సచివాలయాల్లో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గ్రామసభలు నిర్వహించారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారి, జేడీ గోవిందనాయక్, ఏపీడీ సాంబశివరావు, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సుభద్ర, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల స్థాయి సిబ్బంది, మండల టీడీపీ నాయకులు భూమా బ్రహ్మానందరెడ్డి, సిద్ధి సత్యం, బొబ్బూరి వెంకటస్వామి, కొత్తపల్లి సురేంద్ర, లింగుట్ల వెంకట్‌నాయుడు, కాశీ విశ్వనాథ్‌రెడ్డి, అమరసింహారెడ్డి పాల్గొన్నారు.

'కార్యకర్తలకు అండగా ఉంటాం'



మాధవరంలో ప్రజలతో మాట్లాడుతున్న కోట్ల రాఘవేంద్రరెడ్డి

ప్యాపిలి, ఆగస్టు 23: కార్యకర్తలకు అండగా ఉంటామని టీడీపీ యువ నాయకుడు కోట్ల రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాధవరం గ్రామంలో ఆయన పర్యటించి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను దశలవా నీగా నెరవేరుస్తామన్నారు. అనంతరం గ్రామంలో వర్షాలకు కూలిన శోభారాణి ఇంటిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మీ నారాయణయాదవ్, మాధవరం స్వామి, రాంకుమార్, లక్ష్మీనారాయణ, రమ ణయ్య, చిన్నపురెడ్డి పాల్గొన్నారు.

క్లినిక్‌ను తనిఖీ చేసిన వైద్యులు

దొర్నిపాడు, ఆగస్టు 23: మండలంలోని దొర్నిపాడు గ్రామంలోని ఓ ప్రైవేటు వైద్యశాలను వైద్యులు నాగేంద్ర, రుహుల్లాఖాన్ తనిఖీ చేశారు. దొర్నిపాడు గ్రామంలో లక్ష్మీ వెంకటేశ్వర హోమియోపతి వైద్యశాలను తనిఖీ చేశారు. వైద్యుడు నాగేంద్ర మాట్లాడుతూ హోమియోపతి క్లినిక్‌పై ప్రజలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో తనిఖీ చేశామని చెప్పారు. హోమియోపతి వైద్యశాలలో హోమియోపతి ద్వారానే వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా అల్లోపతి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు క్లినిక్‌లలో హయ్యర్ యాంటీబయోటిక్ మందులు, స్టెరాయిడ్ మందులను రోగులకు అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హోమి యోపతి ప్రైవేటు క్లినిక్‌లో రోగులకు వాడుతున్న మందులపై పరిశీలించినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది ఉన్నారు.

వైభవంగా తిరుచిని వేడుకలు

బేతంచెర్ల, ఆగస్టు 23: మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ శివారులోని వెలసిన మద్దిలేటి నరసింహ స్వామి క్షేత్రంలో తిరుచుని వేడుకలను ఈవో రామాంజనేయుల సమక్షంలో శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు అర్చకులు పూజలు చేశారు. అనంతరం ఉత్స వమూర్తులను పల్లకిలో ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఆలయ మాజీ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

డెంగీ కేసుల పరిశీలన

బేతంచెర్ల, ఆగస్టు 23: నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు శుక్రవారం పట్టణంలోని జెండాపేట, హనుమాన్‌నగర్ కాలనీలను శుక్రవారం సందర్శించి అక్కడ డెంగీ కేసుల గురించి వాకబు చేశారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే.. ఫ్రైడే పాటించాలని, వారానికి ఒకసారి నీరు నిల్వ ఉన్న నీటి తొట్టెలను కడిగి ఆరబెట్టి గంట తర్వాత మరలా నింపుకోవాలని ప్రజలకు సూచనలు చేశారు.

విద్యుదాఘాతానికి పొట్టేళ్లు మృతి

బేతంచెర్ల, ఆగస్టు 23: మండలంలోని రుద్రవరం గ్రామంలో కురిసిన చిన్నపాటి వర్షానికి ఏడు పొట్టేళ్లు విద్యుదాఘాతానికి గురై మృతి చెందగా.. రూ.1.20 లక్షలు నష్టం వాటిల్లింది. శుక్రవారం రాత్రి 9.20 గంటల సమయంలో చిన్న పాటి వర్షం కురుస్తుండగా.. చిలుముకూరి రామాంజినేయులు పొట్టేళ్లను ఇంటి పక్కనే కట్టేసుకుండగా.. మీటరు దగ్గర నుంచి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లుతెగి పొట్టేళ్లపై పడటంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయని బాధితుడు వాపోయారు.

పరికరాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఉయ్యాలవాడ, ఆగస్టు 23: రైతులకు అవసరం అయ్యే వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మండల వ్యవసాయాధికారి రాజేంద్రకుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయా రైతు సేవా కేంద్రాల వీఏఏలతో ఆయన సమావేశం అయ్యారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ధరల అంచనాల ప్రకారం రూ.25 వేలలోపు పరికరాలు, రూ.26 వేల నుంచి రూ.లక్ష పరికరాలు, రూ.లక్ష పైబడి పరికరాలు, యంత్రాలు ఏమి అవసరమో ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని ఆయన తెలిపారు.

ప్రకాశం పంతులకు ఘన నివాళి

బనగానపల్లె, ఆగస్టు 23: మండలంలోని టంగుటూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన, గాంధీజీ చిత్రపటాలకు రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం ఘన నివాళులర్పించారు. ప్రకాశం పంతులు స్వాతంత్ర్య ఉద్య మంలో పాల్గొని దేశానికి ఎన్నో సేవలందించారన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం పటుబడ్డ గాంధీజీ సేవలను మంత్రి బీసీ కొనియాడారు.

ప్యాపిలి: స్థానిక రెవెన్యూ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దారు భారతి, డిప్యూటీ తహ సీల్దారు మారుతి, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, నవీన్‌పాటి, వీఆర్వోలు సోమశేఖర్, పెద్దయ్య క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు భావితరాలకు ఆదర్శమని అరుణోదయ పాఠశాల హెచ్‌ఎం ఇమాంహుశేన్ అన్నారు. శుక్రవారం ప్రకాశం పంతులు జయంతిని పురష్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అమీర్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

చాగలమర్రి: చాగలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం శాస్త్రీ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పీడీ దాదాపీర్, సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు, గాంధీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



ఆళ్లగడ్డలో..

'వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి'



సూచనలిస్తున్న సీహెచ్‌వో రామ్మోహన్‌రెడ్డి

శిరివెళ్ల, ఆగస్టు 23: నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండడం ద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయని, వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని శిరివెళ్ల పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శిరివెళ్ల సచివాలయం-3 పరిధిలో శుక్రవారం కంటైనర్ సర్వే నిర్వహించారు. మురుగు, అపరిశుభ్ర ప్రాంతాల్లో దోమలు గుడ్లు పెట్టి వారం రోజుల్లో దోమలుగా వృద్ధి చెందుతాయని అన్నారు. నీటి నిల్వలు లేకుండా చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ సరస్వతి పాల్గొన్నారు.

'ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులపై తనిఖీలు

అవుకు, ఆగస్టు 23: మండలంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులపై డీఆర్‌పీలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో హనీఫా శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏపీవో హనీఫా మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ 17వ విడతలో జరిగిన పనుల్లో భాగంగా ఈ నెల 23నుంచి 28తేదీ వరకు డీఆర్‌పీలు గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు నిర్వహిస్తారన్నారు.

'లైసెన్స్ తప్పనిసరి'

దొర్నిపాడు, ఆగస్టు 23: వాహనదారులు లైసెన్స్‌లు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం దొర్నిపాడు ఆర్‌అండ్‌బీ రోడ్డుపై వాహనాలు తనిఖీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ ఆటోల్లో నిబంధనల మేరకు ప్రయాణికులను ఎక్కించుకోవాలని, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి ఆరాధనోత్సవాలు

డోన్(రూరల్), ఆగస్టు 23: మండలంలోని ఓబులాపురం గ్రామంలో జెర్రికొండ లక్ష్మీనరసింహ స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కోట్ల సుజా తమ్మ దంపతులు హాజరవుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే బండలాగుడు పోటీలు నిర్వహించి విజేతలు నగదు బహుమతులు అందజేయనున్నారు.

'అటవీ సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు'

రుద్రవరం, ఆగస్టు 23: అటవీ సంరక్షణలో నిర్లక్ష్యం వద్దని సబ్‌డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం రుద్రవరం ఫారెస్టు సబ్ డివిజను కార్యాలయ ఆవరణంలో ఆయన మాట్లాడుతూ రుద్రవరం సబ్ డివిజన్ పరిధిలో చెలిమ, రుద్రవరం రేంజ్‌లో విస్తరించి ఉన్నాయన్నారు. ఎప్పటికప్పుడు అటవీ తీర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి అడవులు, వన్యప్రాణులను కాపాడడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు.

ద్విచక్ర వాహనం వేలం: రుద్రవరం ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని వేలం నిర్వహించడంతో రూ.20,150 ఆదాయం వచ్చిందని సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 21న 21 వాహనాలు వేలం నిర్వహించామన్నారు. ఈ రోజు ఒక వాహనం వేలం నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన 11 వాహనాలు ఈ నెల 28న తిరిగి వేలం నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రేంజర్ శ్రీపతినాయుడు, డిప్యూటీ రేంజర్ ముర్తుజావలి, సెక్షన్ ఆఫీసర్లు మక్తర్‌బాషా, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్యను పరిష్కరించిన మంత్రి బీసీ

అవుకు, ఆగస్టు 23: అవుకు పట్టణం మెట్టుపల్లె రోడ్డులోని కోటవీధికి వెళ్లే రహదారి సమస్యను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిష్కరించటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, ప్రభుత్వ బీసీ ప్రాథమిక పాఠశాల, మదర్‌మోడల్ హైస్కూల్, రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలకు కోట వీధి ప్రజలు ఈ మార్గం గుండానే వెళ్లాలి. పట్టణ టీడీపీ నాయకులు వెంకటరమణనాయక్, దంతెల రమణ, తిక్కన్న మంత్రి బీసీ దృష్టికి తీసుకెళ్లటంతో ఆయన సమస్యను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. అ ప్రాంతంలోని మట్టిని తొలగించి రహదారిని అనుకూలంగా తయారు చేశారు.

'హిందూ శ్మశానానికి స్థలం కేటాయించాలి'

చాగలమర్రి, ఆగస్టు 23: చాగలమర్రిలో హిందూ శ్మశానానికి స్థలం కేటాయించాలని నంద్యాల బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సల్లా నాగరాజు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు తెలిపారు. శుక్రవారం చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయం వద్ద జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్‌హుసేన్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ శ్మశాన వాటికలకు మౌలిక వసతులు కల్పించాలని, ముళ్ల కంపలు తొలగించాలని కోరారు. బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. టీడీపీ నాయకులు సత్యనారాయణ, శంకరసుబ్బారావు, మహేంద్రాచారి, రమణ, సంజన్న, ఓబులేసు పాల్గొన్నారు.

వాహనాల పట్టివేత

ఆళ్లగడ్డ, ఆగస్టు 23: అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న 5 టిప్పర్లు, రెండు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు పట్టణ సీఐ చిరంజీవి తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో వాహనాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.